# రాగిణి

రాత్రి మూడుగంటలు కొట్టింది గడియారం. వూదొత్తులు కాలి నుసిరాలిపోతున్నాయి. నెత్తిమీద నీలపురంగు లైటు. గోడలకు అందమైన సినిమా తారల ఫొటోలు. డ్రాయరుమీద ఒక సిగరెట్టు టిన్నూ, ఆష్‌ట్రే, ఫ్లాస్కులో టీ. జాకెట్ దీనంగా మూలగా పడిపోయింది. ఎప్పుడో దాన్ని విప్పి పారేశాను. కస్తూరి ఎంత బోగందయినా పేచీ పెట్టింది జాకెట్ విప్పటానికి. ఆ పేచీలోనే వొక అందం, వొక మెరుపు, వొక సిగ్గు వెలుగు. "ఉఁహూఁ నేను తియ్యను" అంటూ, కంటి చివర్లనించి చూస్తూ, బుంగమూతిపెట్టి చిన్ననవ్వులు పెదాలమీద వెలిగించింది.

వీటిమాటకేంగానీ ఆ అనుభవం—అటువంటిఅనుభవం నువ్వెక్కడా చూడవు. కస్తూరి పెదాలు కలుపుతుందీ, ఆ నేర్పు ఎన్ని సంవత్సరాలు తపస్సు చేస్తే కులస్త్రీల కొస్తుందో! నిజంగా పడకగదుల్లోని శృంగారం బోగంవాళ్ల సొత్తు. ఆ కావిలింతలు, కాంతిగా వెలిగే ముద్దులు, శరీరాల మెలికలు, చేతుల్లో వొంపులు, రంగుల చూపులు—నిజంగా రసికత్వం వాళ్ళల్లోనేవుంది. చదువుల్తో, నాగరీకంతో, శుష్కించి, ధ్వంసమయిపోయిన స్త్రీత్వం, ఏమూలో లీలామాత్రంగా దొరికేది వేశ్యల్లోనే! అంతటి తియ్యని అనుభవంతో నెత్తురు పలికిన తరవాత 'గృహిణీమణుల' సాంగత్యం ఏం రుచిస్తుంది? అందుకే గావును, ఆస్తంతా ధ్వంసమయి, తిండికి, గుడ్డకు, కొంపకు మొఖంవాచి, భార్యను, బిడ్డల్ను, బంధువుల్ని, కులం, సంఘం, స్నేహితులు, గౌరవం, అన్నిటి

నించీ విదిలించుకొని, వాళ్ల చీరెల స్పర్శకు, పాదాలధూళికి, విశాలమైన మెరుపులాంటి నవ్వుకు, కంటి కొసలనుండి చూపులకు, విటులు బంధించబడి, దాసానుదాసులై పోతారు, ఆ రసికత్వతప్త బతుకు కోసరం. ఆ వెలుగులో మునిగిన జీవితాన్ని, చలిమిడిముద్దమొఖం పెళ్లాలకు, వాళ్ల ముంజు వాసన కొట్టే మెడ ముద్దులకు వుద్రేకం, ఆవేశం, నెత్తుటి పొంగు లెరగని వాళ్ళ శరీరాలకు అంకితం చెయ్యడంకంటే శృంగార హత్య యింకేముంటుంది? వేశ్యతోటి 'సంగమం' వొక రాత్రే కావొచ్చు, తాత్కాలికమే కావొచ్చు—ఈ సంఘటన చాలదూ జీవితమంతా గర్వంగా బతకడానికి. వృథాగా, ఏ సంఘటనా లేకుండా, నిర్జీవంగా, నిస్సారంగా జీవితాన్ని కుంటుకుంటూ తోసుకెళ్లే ప్రయాణంలో ఈ స్మృతులు వొక చక్కని మజిలీ. ఒకసారయినా బతుకును సార్థకంచేసుకొన్నామనే గర్వం, ధీరత్వం, తృప్తి వుంటుంది.

కస్తూరి వొళ్లోపడుకొని ఆపిల్ పండులాంటి బుగ్గల్ని వేళ్ళతో శృతులు నొక్కుతున్నాను. ఇంతప్రేమ—వొప్పుకోకండి 'ప్రేమ' అని; పోనీ కామం, పశుకామం, మొగుడికి పడకగదిలో చూపిస్తే—వాడిజన్మ ధన్యమయినట్టే! డబ్బుకోసం, పదిరూపాయలకోసం, కస్తూరి శృంగారపథంలోని పూర్ణత్వాన్ని చూపించి, పరాకాష్టను పొందిస్తుంది. జీవితమంతా యిట్లాగే జరిగితే...?

కస్తూరిమీద కరుణకలిగింది. డబ్బుకోసం ప్రతి వెధవకీ, ప్రతి పశువుముందూ యింత ప్రణయాన్ని చూపెట్టట మేమిటె, శృంగారపు విలువలు తెలియని జంతువులముందు?

పరిమళ వాయువుల సుడులలో, ఆకాశం వర్షిస్తున్న నీలపు కాంతుల్లో, పచ్చని పసిరిక బయళ్ల మీద, ఏ కళావేత్త చేతుల్లోనో, ఏ రసిక సమ్రాట్టు రోమ్ము కిందనో, ఏ ప్రణయ మూర్తి ఆలింగనాల్లోనో, రంగుల కలలు కనవలసిన కస్తూరి శరీరం డబ్బుకు దొరికే చింతపండుకుమల్లే అందరికీ అందు బాటులో వుండటం—ఏం దురదృష్టం? ఈ కొలబద్ద ప్రకారం కస్తూరి సంయోగానికి నేనుగూడా అర్హుణ్ని కానని అప్పట్లో నాకు తోచలేదు.

"కస్తూరీ!"

"ఊఁ" గదంతా వెలిగింది ఆ శబ్దంతో.

ఏం చెప్పేది? ఎట్లా చెప్పేది? తెలుగుభాషను మర మ్మత్ చెయ్యాలి. మాటలు దొరకవేం ఎంత గింజుకొన్నా?

"ఏ తలిదండ్రులు తపస్సు చేసి నిన్ను కన్నారో? ఏ దేవతలు నీకు తమ బాహువుల లాలిమ అంకితమిచ్చారో? నిన్ను విడవలేను కస్తూరీ! ఈ చేతులు, మెలికపడిన పెది మలు, మెత్తగా నున్నని యూరువులు! కస్తూరీ—ఎట్లా వొద లను? ఏం చేసుకొనేది...?"

"పోనీ కొనుకు తినండి — కాకపోతే వెంటబెట్టుకు వెళ్ళండి, వొస్తాను" అన్నది నవ్వి.

"నిజం?"

"నిజం"

కస్తూరి మొఖం నామాటలు నమ్మలేదని తెలిసింది. ఎంతమంది రసికులు వుద్రేకంలో అట్లా అని కస్తూరిని—ఈ చిన్ని దేవతని మోసగించారో సంఘానికి దడిసి! అబద్ధాల

లోని 'బాధ'కు అలవాటుపడిపోయిన కస్తూరిహృదయం నా నిజాన్ని అంగీకరించలేదు.

"పెళ్ళి చేసుకొంటాను."

"నన్నా ?" ఇంద్ర ధనుస్సుకు మల్లే కనుబొమ్మలు వలయం చుట్టింది నాలోకి చూస్తో.

"అమ్మ, అయ్య, సంఘం, భార్య...?"

"వొద్దు. ఎవరూ లేరు"

"గౌరవం, కీర్తి, తిట్లు, వెలి..."

"నీముందు అవన్నీ చెత్త"

"కులటను. నాలుగేళ్ళనుండీ వృత్తిలో వున్నాను. చాలామంది పురుషులు, యిప్పుడు మీ చేతుల్లోవున్న ఈ శరీరాన్ని, డబ్బు సంకెళ్లువేసి అనుభవించారు. పెళ్ళికి నాకంటే మంచి (?) వాళ్లు దొరుకుతారు చాలామంది మీకు"

"కానీ వాళ్లల్లో యింతటి రసికత్వం దొరకదు. ఈ కులస్త్రీలను చూస్తుంటే పిప్పిదంట్లు జ్ఞాపకమొస్తాయి. కోరికలన్నీ చంపుకొని నీతికి, దేవుడికి, డబ్బుకి, మొగుడికి దడిసి, లొంగిపోయిన బానిసలు...ఎడారి వాళ్ళమనస్సు. నిర్జీవులు. ప్రేమ వొద్దు–కనీసం శరీరసుఖం, అదేకామం— అదికూడా తెలీదు. గాలిపీల్చినట్టు, నీళ్లుతాగినట్టు, దుమ్ముపడితే యిల్లు వూడ్చినట్టు; వుద్రేకం, ఆవేశం, హృదయస్పందనం గూడా ఎరుగరు పుట్టి కామం తీర్చుకోనేప్పుడైనా, బురదగుంటలో పురుగులు....."

"నన్ను చూసినప్పుడల్లా, నా గతచరిత్రంతా—అదేలే కులటబతుకు జ్ఞప్తికొచ్చి మీా మనస్సును చితగ్గొడు తుందేమో? ఏదో వుద్రేకంలోపడి మోసపోకండి. తరవాత చాలా పశ్చాత్తాపపడతారు."

"లేదు. రకరకాల మనుష్యులనూ, జీవితం తన్నే తన్నులనూ భరించి, రాటుదేలి, ఆరోగ్యంగా వుంటుంది మీా మనస్సు. యింతటి అనుభవం కలిగినమీారు, నిజంగా చక్కని 'భార్య' లవుతారు ధైర్యం వున్న నమ్మకమైన పురుషులకు."

"పుస్తకాల్లోకి మళ్లే మాట్టాడుతున్నారు."

కస్తూరి నా జుట్టులోకి బల్లి పిల్లల్లాంటి వేళ్ళుపోనిచ్చి విద్యుత్ప్రసారం చేస్తుంది నాలోకి. నేను కస్తూరి వెంట్రుకలతో, బుగ్గలతో, కళ్ళతో, పెదాలతో ఆడుకొంటున్నాను పాపాయికి మల్లే.

* * * *

చిన్నతనంలో పెళ్ళయింది నాకు. భర్త అంటే ఏమిటో నాకు తెలీదు. ప్రేమ, కామం, వీటిని గురించి నాకెవ్వరూ చెప్పలేదు. నా భర్తను ఏపేచీలేకుండా మనస్ఫూర్తిగా అంగీకరించాను. మాకు తినడానికి ఆస్తి వుంది. నేను పధ్నాలుగోపట రజస్వలయ్యాను. రెండు మాసాల తరవాత కార్యం గూడాజరిగింది. నా భర్తపేరు వెంకట్రావు. ఆయన బి. ఎ. తప్పి కూచున్నాడు. పనిచెయ్యకుండానే, కుటుంబం నిర్విచారంగా గడిచే, ఆస్తి వుంది. చదువుకొనే రోజులలోనే, రాజకీయాలలో తిరిగేవాడట. నేను కాప

రానికి వొచ్చిన రెండు మూడు నెలలుమాత్రం ఎక్కడికీ కదలలేదు. నావెంటవెంట తిరిగేవాడు. నన్ను కళ్ళ కద్దుకొనేవాడు. నేను తప్పితే తనకీ ప్రపంచమే లేదనేవాడు, ఒక్క నిమిషం నన్ను వొదిలి వుండలేకపొయ్యేవాడు పాపం! రాత్రిళ్లు అరగంటసేపు నన్ను విశ్రాంతిగా వుండనివ్వడు. ఎప్పుడూ కావిలింతలతో, ముద్దులతో నన్ను వుక్కిరిబిక్కిరి చేసేవాడు. ఆ తుఫానుకు నేను ఎక్కువ కాలం బతకననిపించింది. రాత్రింబవళ్లూ నన్ను కొరుక్కుతినేవాడు పిచ్చి వెంకట్రావు.

ఒకసారి జ్వరపడ్డాను. రెండు లంఖణాలు చేశాను. శరీరం డీలాపడిపోయింది. సత్తువ అలిసిపోయింది. ఆ రెండు రోజులూ ప్రాణాలతో నన్ను కడిగాడు. వూపిరితో నన్ను తడిపాడు. నాలోకి దీనంగా తనవుద్దేశం పంపేవాడు. నా కళ్లను, రొమ్ములను అదేపనిగా చూసేవాడు గంటలకొద్దీ. వేళ్లతో నిమిరేవాడు. ఆ వేళ్ళ సెగలు చెప్పేవి నాకు అతని వుద్రేకాన్ని, వుద్దేశాన్ని.

వెంకట్రావు ఎంతగా నన్ను ప్రేమించాడు? అంతకంటే నా జన్మకు కావలిసింది లేదనిపించింది. ఒక్కనిమిషం గూడా, ఎడబాటును సహించలేని పురుష ప్రేమకంటే ఆడదానికి కావలిసింది ఈ లోకంలో లేదు. అటువంటి జీవితమే జీవితం. వెంకట్రావులో మాంసం పీక్కుతిననున్న 'కుక్క' లక్షణాలు కనిపించాయి. మనిషి నెత్తురు రుచిమరిగిన పులి పిల్లలాగా కనిపించాడు. వెచ్చటి గాలి నా ముఖాన్ని కాలు

స్తోంది. పెదాలు నా పెదాలకు సంగీతం పలుకుతున్నాయి. ఇవన్నీ 'తుఫాను' లక్షణాలని నాకు తెలుసు.

"రోగంలో వున్నాను. నాలుగు రోజులు వోపిక పట్టండి" అన్నాను గడ్డం పట్టుకొని బతిమాలుతో.

వెంకట్రావుశరీరం వెచ్చగా కాలిపోతోంది. అతని కోరికలు నా మనస్సులో ప్రతిధ్వనిస్తున్నాయి వేళ్ళనుండి. చప్పున నన్ను వొదిలి దూరంగా, నాకెదురుగా, మోకాళ్ళ మీద తలానించి నాకేసి చూస్తో కూచున్నాడు. ఏం చెయ్యను?

"నాలుగు రోజులు. చప్పున జ్వరం తగ్గిపోతుంది. ఛీ! వూరుకో నాన్నా!! యాంక్కిగే. చిన్నపిల్లాడికి మల్లే..."

దగ్గిరిగా పోయి వోదార్చాలని చూశాను. ఆ గాలి దుమారం ముందు నేనేపాటి?

"అనసూ! నేను వుండలేను......చచ్చిపోయినా సరే! ఇద్దరం...ఇట్లా—ఇట్లాగే చద్దాం. నిన్ను చూస్తూ గుటకలు మింగుతూ దూరంగా కూచోలేను..."

నన్నేం చెయ్యమంటారు?

అతనిమీద కోపం వొచ్చింది మొదట. పశువని తిట్టాను. ఇవతలి మనిషి ఆరోగ్యాన్నిగూడా లెఖ్ఖచెయ్యని మృగం. మళ్ళీ బాగా చదివాడు. ఎందుకూ?

కానీ...

అది కామమే ననుకొందాం పేచీ లేకుండా. దాని కెంత శక్తి! ఆరోగ్యం, భయం, చావు, రోగం వీటన్నింటినీ, లెఖ్ఖచెయ్యని ప్రేమ — క్షమించండి. కామం — ఎంత

గొప్పది వెంకట్రావులో. అంత కోపంలోనూ వెంకట్రావు మీద ఎక్కడో మమకారం. విశ్వాసం, కాంతిఅవుతూనేవుంది.

అట్లాగే జీవితమంతా గడుస్తుం దనుకొన్నాను. కానీ గడవలేదు. నాలుగో నెల ప్రవేశించినప్పణ్నించీ వెంకట్రావులో మార్పులు వొచ్చినవి. ఎక్కడెక్కణ్నించో ఎవరెవరో వొచ్చేవాళ్లు. వాళ్లతో రాజకీయాలు మాట్లాడుతూ, నా సంగతే మరిచిపొయ్యేవాడు. ఖద్దరు లాల్చీలు, తెల్లటోపీలు పెట్టుకొన్న జనం మా యింటినిండా ఉండేది ఎప్పుడూ. నాతో మాట్లాడటానికి తీరిక చిక్కేదికాదు, ఎప్పుడన్నా దేవుడికిమల్లే 'తళుక్కు' మనేవాడు.

"అర్జంటు, దేశబంధు ప్రకాశరావుగారితో సత్యాగ్రహాన్ని గురించి చర్చించాలి" అంటాడు వెంకట్రావు.

ఎప్పుడో రాత్రి రెండింటికి అలసిపోయి వొచ్చేవాడు. వొచ్చిన అరగంటకు నిద్రబొయ్యేవాడు. లేదా తలగడంత పుస్తకం ముందేసుకు కూచునేవాడు. ఆయనకోసం ఎదురు చూస్తున్న నామనస్సు చచ్చిపూరుకొనేది. అప్పటికీ వొక రోజున చూచాయగా ఈ విషయాన్ని గురించి అడిగాను వుండలేక.

"దేశంలో తిన తిండీ, కట్టగుడ్డా, వుండ నిల్లూ లేక, అలో లక్ష్మణా అంటూ, అసంఖ్యాక భారతజనాళి ఆక్రందిస్తున్నారు. అనసూయా! మనసుఖం, మన తిండి, మన ఆనందం చూసుకొనే రోజులు గావివి. ప్రజానీకం ఆకలితో, ఆవేదనతో అలమటించిపోతూవుంది. వాళ్లకు విముక్తి కలిగించాలి."

కాం[డించి తుప్పుకున్న పూసిననట్లయింది నాకు. సంతోషం! ఎక్కడో, ఎవరో అలమటిస్తున్నారని, ఈ వీరు లంతా తెగపాడిచేస్తామని, కత్తిపీటలు తీసుకు దూకుతారు గానీ, తమయిళ్ళల్లో, తమ నిరంకుశత్వంకింద తల్లులు, చెల్లెళ్లు, భార్యలు ఎంత అలమటిస్తున్నారో, ఎంత ఆక్రో శిస్తున్నారో; నీతికి, దేవుడికి, యముడికి, తిండికి, కీర్తికి, తమ స్త్రీలను ఎట్లానిశ్శబ్దంగా కుళ్ల బొడుస్తున్నారో, వాళ్లెట్లాఅలమ టించిపోతున్నారో, ఈ ధీరులు తెలుసుకోలేరు. ఎక్కడో, ఎవరికోసమో వీళ్ల త్యాగం?

రానురాను వెంక[టావుకు సంచారం ఎక్కువయింది. ఎక్కడెక్కణ్నో మీటింగులు ఏర్పాటుచేశామనీ, తాము తప్పక దయచెయ్యాలనీ వుత్తరాలు. అవన్నీ నాకు చూపించేవాడు మెప్పుకోసం. నాకెందుకూ ఆ వుత్తరాలు? మొదట్లో చూపించిన వుద్రేకమంతా యేమయిందా అని ఆలోచించేదాన్ని? అంత [పేమనీ, అదే—కామాన్ని—గూడా తిరస్కరింపగలిగిన ఆ రాజకీయాలు ఎటువంటివో?

పగలల్లా పనితో, పొరుగింటి వాళ్ళతో కాలం గడు స్తుంది. సాయం[తంనుండీ నెత్తురు ఏవేవో అనుభవాలను కోరేది. సోమరి గాలికి, శరీరం వుద్రేకపడేది. చీకటి, వెన్నెల, చుక్కలు, నీలపు ఆకాశం, చిన్నబూరుగుదూది లాంటి మబ్బుతునక, పచ్చగరిక, పిట్టల కూతలు, దానిమ్మ పువ్వు, అన్నీ నన్ను వూరికే కదిలించి, దేనికోసమో పరి గెత్తమని [ప్రోత్సహిస్తున్నట్లుగా వుండేది. నా శరీరం తనమీది అధికారికోసం వెతికేది గది నాలుగుమూలలు. అధికారి!

ఎంత చక్కనిపదం! ఆ అధికారికోసం వెదుకుడు ప్రారంభ మయింది నాలోనించి ప్రపంచం మీదికి విశాలంగా.

నా అన్వేషణలో ఎదురుపడ్డ ధీరుడు నాగభూషణం. అతనుగూడా నా భర్తగారి దేశభక్తుల ముఠాలోవాడే! పది మందిలో వుండగా స్త్రీ స్వాతంత్ర్యాన్నిగూర్చీ, వాళ్ళ దుర్భర కష్టాలనుగూర్చీ తెగ వాదించేవాడు. తలుపుచాటున వుండి వింటున్న నాకు, అతను దేవుడికిమల్లే కనిపించేవాడు. ఏనాటికయినా స్త్రీలకు అతనివల్లనే విముక్తి కలుగుతుందని నమ్మాను. నాభర్త సత్యాగ్రహంచేసి ఆరునెల్లు జైలు వేయించుకొన్నాడు. నాలుగువందల రూపాయలు కానుకగా యిచ్చి, ప్లీడరు నాగేశ్వరరావు నా భర్తకు 'ఎ' క్లాసు కోటు యిప్పించాడు. నాకీ అవకాశం బాగా వుపయోగపడింది. నాగభూషణం తరుచుగా 'దేశభక్తి'యుతంగానే మా యింటికి వొస్తుంటాడు. అతనికి నా స్థితినంతా చెప్పాను వాదన విన్నాను గనక. నాగభూషణం నావొంటిమీద అధి కారం స్వీకరించడానికి వొప్పుకున్నాడు. ఇద్దరమూ ఎక్కైనా పారిపోదామని చెప్పాడు. రిజష్టర్ వివాహం చేసుకుందామని చెప్పాడు కాకపోతే.

అదిగో! అప్పుడే మొఖం మెలితిప్పుతున్నారు. 'కులట' అంటున్నాయి మీ పెదాలు. 'పశుకామం' కొవ్వు, అంటు న్నాయి మీ చూపులు. అంత చదువుకొన్న భర్తనీ, ఆయన గారి గౌరవాన్నీ, సంఘం, కులం, నీతి, యమలోకం, ఆకలి ఇన్నిటినీ తిరస్కరించి, వెనక్కితోసి, లోకం నన్ను చూసే విధానం ముందుగా తెలిసిగూడా, నాగభూషణంతో నేను

సంబంధం పెట్టుకోనేట్టు చేసిందిగూడా కామమేనా అని ? అయితే అట్లాంటి కామాన్ని మాత్రమే ఆరాధించక వీళ్ళంతా సున్నితమైన, మాటలతో సరిపుచ్చే, కూరలో వుప్పు తక్కువయినందుకు నెత్తురు పడేట్టు కొట్టే, చీరకోసం శరీరం వొప్పచెప్పిందాకా గతిలేని, ఆధ్యాత్మిక ప్రేమను ఎందుకు ఆరాధిస్తారో తెలివితక్కువగా ?

నాగభూషణంవల్ల నేను గర్భవతినైనాను. ఆ దేశభక్తుడు తను నాతో జరిపిన, 'వెధవపనికి' పశ్చాత్తాపపడి ఆశ్రమానికి వెళ్ళాడు పాప పరిహారంకోసం. వెంకట్రావు వచ్చేసరికి నాకు నాలుగు నెలల గర్భం. ఈ ప్రజానాయకుడు విషయమంతా తెలుసుకొని నన్నింట్లోనుంచి వెళ్ళగొట్టాడు.

అవును. కూటికోసం మొఖంవాచాను. అందమయిన శరీరాన్ని మార్కెట్టులో వుంచాను. చాలామంది అనుభవించారు నా అందాన్ని. ఇప్పుడు నా పేరు అనసూయగాదు. కస్తూరికి అనువాదం చేశాను దాన్ని. మూడు సంవత్సరాల నుండీ ఇందులోనే వుంటున్నాను. ఒకనాడు రామ్మూర్తి వొచ్చాడు. 'నిన్ను విడిచి వుండలే' నన్నాడు. 'అయితే నీవెంట తీసుకెళ్ళ' మన్నాను మామూలుగా. అదే నిజమయింది చివరికి. నా చరిత్రనంతా దాచకుండా చెప్పాను. అన్నిటికీ అంగీకరించాడు. డబ్బుకోసం ప్రతి 'వెధవ' (!)కీ లొంగటం నీచంగా కనిపించింది ఎందుకో ? ఆరోజునే నా వృత్తికి తిలోదకాలిచ్చి రామ్మూర్తి వెంట వొచ్చేశాను.

* * * *

కస్తూరి నాతోవచ్చి దగ్గిర దగ్గిర నెల కావస్తోంది. కస్తూరి వేషం భోగంవైపునుండి సంసారివైపులోకి మార్చాను. ఇదివరకు విటులను ఆకర్షించే దానికి చక్కగా అలంకరించుకోవాలిసొచ్చేది. ఇప్పుడు కస్తూరి నాభార్య. నన్ను ఆకర్షించడానికి అన్ని తళుకులు ప్రదర్శించడం అనవసరం. ఎందుకంటే సహజంగానే నేను కస్తూరిచేత ఆకర్షించబడ గలను.

నాయింటికి అనేకమంది మిత్రులు వొస్తుంటారు. వాళ్ళతో నేను మాట్లాడుతున్నప్పుడు కస్తూరి వాకిట్లోనే వుండిపొయ్యేది. వాళ్ళందరూ నామాటలు వినకుండా కస్తూరి వైపు చూస్తుంటారు. అట్లా చూస్తున్నా కస్తూరి అక్క ణ్నించి చచ్చినా కదలదు. అది నాకెంతో కష్టంగా వుండేది. అయినా వెంటనే సంబాళించుకొనేవాణ్ని. కస్తూరి నిన్న మొన్నటిదాకా వృత్తిచేసుకొని బతికింది మరి. దాని లక్షణా లన్నీ వొక్కసారి మారిపోయి, కేవలం సంసారపక్షంలోకి మారిపోవటం తేలికైన పనని నేనను. కానీ దాన్ని మార్చు కోడానికి కస్తూరి కించిత్తయినా ప్రయత్నం చేస్తున్నట్లు నాకు కనిపించలేదు ఎక్కడా.

నాకు చాలా భూములున్నాయి. ఒక పిండిమర, నూనె మర గూడా నాకున్నాయి. నెలకు రొండువేల రూపాయల వరకూ మొత్తంమీద ఆదాయంవుంటుంది. చిన్నకారుకొని సంవత్సరంగూడా కాలేదు. నా భార్య ప్రసవించలేక చచ్చి పోయింది అయిదేళ్ళకిందట. అప్పటికి నాకు ఇరవైమూడేళ్ళు గూడా లేవు. రెండోపెళ్లి చేసుకోమని చాలామంది సలహా

యిచ్చినా నేను వొప్పుకోలేదు. నాతమ్ముడు, అమ్మ, నాన్న పల్లెలో వుంటారు భూములు చూస్తూ. నేను ఫాక్టరీలను యిక్కడుండి చూస్తుంటాను.

కస్తూరి నాదగ్గిరికి వొచ్చినరోజునే దాన్ని, కారులో తీసుకెళ్లి, సిల్కులు బేరంచేశాను. అయిదువందల బిల్లు చేసింది కస్తూరి. ఇతర స్టేషనరీసామాను డెబ్భయ్ ఆరుం బావలా అయింది. ఆవ్వేళ కస్తూరి నన్నుముద్దులతోతడిపింది.

"ఎట్లావున్నాయ్ కస్తూరీ! చీరెలు ?"

"వెధవ చీరెలు. ఏంబాగున్నయ్ ? నేను కట్టే ముష్టి వాయిల్ చీరెలమీద ఈ బెనారస్ సిల్కు, ఎట్లా వుంటుందేం ?"

నా కెదురుగా నుంచొని రెండుచేతులూ నా భుజాల మీద వేసి నా మొఖంలో మొఖంపెట్టి అన్నది కస్తూరి నవ్వుతూ.

పాతిక సవర్ల నెక్ లెస్ ఖరీదుచేశాను. రవ్వలు తాపిన వుంగరం మూడువందల అరవై నాలుగు రూపాయల పదకొండణాల తొమ్మిది పైసలయింది టాక్సుతో సహా. ఆ వుంగరం కస్తూరి చేతికే వెలుగయింది. కస్తూరి వంట చెయ్యడం నాకేమాత్రం యిష్టంలేదు. అరవ బ్రాహ్మణ్ణి అట్టేపెట్టాను. కస్తూరి చెయ్యవలసిన పనల్లా నాపక్కన వుండటం మాత్రం.

ఒకరోజున నాలుగు జతల రకరకాల చెప్పులు తీసు కొచ్చాను.

"ఎవరికండీ యివన్నీ ?" అన్నది కస్తూరి ఆపేక్షగా వాటివైపు చూస్తో.

"నీకే"

"ఇన్నెందుకు !"

"ఇవి బజారు కెళ్ళేప్పుడు. ఇవి షికారు కెళ్లేప్పుడు. ఇవి మామూలుగా యింట్లోకి. ఇవి రాత్రిపూటకు"

ఒక్కొక్క జతా తీసి కస్తూరి వొళ్లో పడేశాను. కస్తూరి పదినిమిషాలు నావేపు నిశ్చలంగా చూసి, తరవాత ఫక్కున నవ్వింది, వాటిని యింట్లోకి తీసుకుపోతూ

గడచిన మూడుసంవత్సరాలలోనూ కస్తూరి ఎప్పుడూ యిటువంటి జీవితాన్ని వూహించి వుండదు బహుశా. శరీరం అమ్మి సంపాదించిన డబ్బు అడంబరజీవితానికి ఆట్టే సరి పోదు. ఒక్కటంటే వొక్కటే మైసూరు సిల్కుచీర వుండే దిట. మెళ్లో ఆ పేటల రోల్డుగోల్డు గొలుసు మాత్రం. తిండి కూడా మామూలు దేనట. ఒచ్చేడబ్బులో నాలుగోవంతు బ్రోకర్లకు యివ్వాలిట. సంవత్సరం మూడుమాసాలనుండీ బాటా చెప్పులతోనే వుంది కస్తూరి. ఈరోజున కస్తూరి రాణి. సిల్కులు దప్ప రెండో గుడ్డ కట్టట్లేదు. పాతికసెవర్ల నెక్ లెస్ తెల్లని మెడమీద మెరుస్తో రొమ్ములపైకి. రవ్వల వుంగరంవెలుగు చేతికి. పాతజీవితంకంటే వందలరెట్లు గొప్ప యీ బతుకు.

కస్తూరితోటి నాజీవితం గొప్పగా, గర్వంగానేవుంది. కానీ కస్తూరిలో యింకా 'భోగం లక్షణాలు' పోలేదు. ఎంత

ప్రయత్నించినా వాటినుండి దూరంగావడం కస్తూరికి సాధ్యమయినట్లు కనిపించడలేదు.

ఒకనాడు చాలామంది స్నేహితులతో వసారాలో మాట్లాడుతున్నాను. కస్తూరి పెద్ద ట్రేలో కాఫీ, పలహారమూ తెచ్చి బల్లమీద పెట్టింది. వెంటనే వెళ్ళిపోతుందనుకున్నాను. పోకుండా పక్క కుర్చీలో కూచుంది. నాకు చాలా యిబ్బందయిన విషయమది. అప్పటికీ వొకటి రెండుసార్లు కనుసైగలు చేశాను. కస్తూరి గమనించలేదు. వాళ్లతో బాతాఖానీ వేసుక్కూచుంది. ఆ సందర్భంలో బూతుమాటలు, వెకిలి పదాలుగూడా దొర్లాయి. చప్పున కస్తూరి తన మామూలు భాషే మాట్లాడింది. నేను నేర్పిన సంస్కారం అక్కడ వుపయోగపడలేదు. నాతోమాత్రం పట్టి పట్టి మాట్లాడుతుంది. నేనున్నానన్నై నా చూడకుండా కస్తూరి ఒకడి భుజంమీద చెయ్యేసి మాట్లాడింది. ఇంకొకడి తొడమీద దగ్గుకొట్టింది. ఒకడి మొఖంలో మొఖంపెట్టి వికారంగా(?) నవ్వింది. నాకు వాంతివొచ్చేంత పని జరిగింది. ముఖం తిప్పుకొని యింట్లోకొచ్చాను. పదినిమిషాలకల్లా 'మా వారికి సుస్తీ చేసిందల్లేవుంది. యీమండీ' అంటూ కస్తూరి లోపలికొచ్చింది. కొంచెం గట్టిగానే మందలించాను; నేనాశించినంతగా మాత్రం కస్తూరి ఫీల్ గాలేదు. అరగంటకల్లా మళ్లీ మామూలు మనిషయిపోయింది కస్తూరి, ఏమీ జరగనట్టుగా.

ఒకసారి నేనొచ్చేటప్పటికి, కస్తూరి యింట్లోలేదు. నేను లేకుండా షికారుకెళ్లడం ఇదే తొలిసారి. ఎందుకో నా డ్రైవరుమీద పట్టరాని కోపమొచ్చింది. ఇంటికి రాగానే

రజాక్‌ని చెప్పు తీసుకొని తన్నాలనిపించింది. కస్తూరి అడిగితే మాత్రం నా అనుమతి లేకుండా వీడెందుకు షికారు తీసు కెళ్లాలి ? నిజంగా యిందులో రజాక్ తప్పేమీ లేదు. కస్తూరి అడిగింది గనక తీసుకెళ్లాడు. నేనేమయినా చెయ్యదలిస్తే రజాక్‌నిగాదు కస్తూరిని చెయ్యాలి. ఎందుకో కస్తూరిని దండించ డానికి నామనస్సు పిరికిపడింది. ఎనిమిదిగంటలకు వాళ్లొచ్చారు. రజాక్ కారు షెడ్డులో వుంచి ఇంటికి పోబోతు న్నాడు. రమ్మని దగ్గరకు పిలిచి ఫెడీఫెడీమని కొట్టాను. కస్తూరి స్లిప్పర్సు వూడదీస్తూ ఇదంతా చూస్తూనేవుంది. ఆమె చూడాలనే నా అభిప్రాయంగూడాను...ఆ రాత్రి నేను వేరే మంచంమీద పడుకొన్నాను. పన్నెండింటిదాకా నేను పిలుస్తానేమోనని ఎదురు చూసి చూసి నిరాశచేసుకొని నిద్రకి పడింది కస్తూరి.

ఇదిజరిగిన పదిహేనురోజులకుపైన ఒకసారి మధ్యాహ్నంపూట ఫాక్టరీనుండివొచ్చాను. ఇంట్లోనవ్వులు వినిపించినయ్. తలుపులోగుండా చూశాను. కస్తూరి రజాక్ భుజాల మీద చెయ్యేసి విరగబడినవ్వుతోంది. రజాక్ కస్తూరి నడుం చుట్టూ చేతులుచుట్టాడు; కస్తూరి మొఖంలోకివొంగి...

కస్తూరిమీద చప్పున నాకు అసహ్యంపుట్టింది. నీచ స్థితిలో వున్నముండను వున్నతస్థానానికి తెచ్చాను. కానీ ఆ వున్నతత్వపు సంస్కారాన్ని కస్తూరి యిముడ్చుకోలేక పోయింది.

*　　*　　*　　*

మొదటి నాజీవితంకంటే రామ్మూర్తిదగ్గిరకొచ్చిన తరవాత గొప్పగానే వుంది బతుకు. వెధవడబ్బుకోసం, శరీరాన్ని ప్రతివాడికీ యివ్వటం బాగా కనిపించలేదు. రామ్మూర్తి నా ఆర్థిక సమస్యలన్నిటినీ తీర్చిపారేశాడు. ఏనాడూ నేను వూహించని, కనీసం కలలుగూడా కననంత కాంతిలోకి నన్ను చేర్చాడు రామ్మూర్తి. ఆర్థికదృష్ట్యా చాలా 'హై'లో జీవిస్తున్నాను.

మొదట్లో ఈ జీవితం ఎంతో మెరుగుగా కనిపించింది. అయితే ఆ బతుకు వెలుగునీడలు ఎక్కువకాలం వుండలేదు. కొద్దిరోజుల్లోనే నాస్థితి నేననుకొన్నట్లుగా కనిపించలేదు. నాకొక అనుమానం రేఖామాత్రంగా పొడగడుతుండేది. నేను వేశ్యావృత్తి అవలంబించింది 'డబ్బు'కోసంగాదేమో? అదే అయ్యేపక్షంలో రజాక్ మీదికి నామనసుపలికేది గాదు. రామ్మూర్తి నా ఆర్థికఅవసరాలన్నీ నమ్మకంగా తీరుస్తున్నాడు. గొప్ప జీవితకాంతులు ప్రసరింపించాడు నాలోకి. అందుకోసం అతనికి నేను విధిగా కృతజ్ఞత చూపించాలి. రజాక్ వల్ల నా ఆర్థికసమస్యలేమీ తీరవు. అతని భార్యకు, యిద్దరుపిల్లలకూ, నలభైరూపాయలు తిండికిగూడా చాలవు. నిజానికి చాటు చాటుగా నేను సహాయంచేశాను కొన్నిసార్లు. అటువంటివాడిలోకి నాప్రేమ — అదే, వాంఛ పోవడమేమిటి?

ఎట్లాకనుక్కొన్నాడో నామనసులోని విషయాలు? నేను తనకోసం కలలు గంటున్నానని ఏ ఆధారంతో వూహించాడో నాకు తెలియదు. ఒకనాడు నేను రామ్మూర్తి పడు

కొని వున్నప్పుడు మెల్లిగా నన్నులేపాడు, రామ్మూర్తి చెయ్యి నానడుంచుట్టూ కడియంచుట్టివుంది. పెదాలు నా బుగ్గలను స్పృశిస్తున్నాయి. కాళ్లు మెలికలువేశాడు. పారి పోతానని భయమల్లేవుంది! ఛీ!! ఏమీ అనలేకపోయ్యాను. జాగ్రత్తగా తప్పించుకొని రజాక్ వెంట నడిచాను, అయ స్కాంతం ఆకర్షించిన యినపముక్కకుమల్లే. వరండాలో చంద్రుడు చీకటిపడేసినతావుకు వెళ్ళి రజాక్ నన్ను కావి లించుకొన్నాడు—నెత్తురులో మెరుపువొచ్చినట్టు, వూపిరి ఆగిపొయ్యేట్టు. ఎంతధైర్యం? నేను అభ్యంతరం చెప్పలేక పొయ్యాను. కుక్కపిల్లకుమల్లే, పాపకుమల్లే లొంగిపొయ్యాను.

ఆనాటినుండే రజాక్‌కూ నాకూ సంబంధం కలిగింది. ఒకసారి యిద్దరం షికారుకెళ్లాం. ఆనాడు రజాక్‌నిబూటుతో కొట్టాడు రామ్మూర్తి. రామ్మూర్తిమీద నాకు చెప్పరాని డోకుపుట్టింది. తనకు యింత 'లప్ప' వున్నంతమాత్రాన ఒక మనిషిని కొట్టేఅధికారం ఎవరిచ్చారు? రజాక్ నావైపు దీనంగాచూస్తూ వెళ్ళిపోయాడు. అంత దీనంలోనూ రజాక్ చూపుల అంతరాళాల్లో అగ్నికణాలు పగులుతునేవున్నాయి. కడుపు తరుక్కుపోయింది నాకు. ఆ రాత్రల్లా వంటరిగాపడు కొని రజాక్‌కోసం విచారించాను. రామ్మూర్తి నన్ను పలుక రించనేలేదు. అప్పణ్నించీ రామ్మూర్తిలో మార్పులు కలి గినవి. తొలినాటికిమల్లే 'శ్రీ'గావుండటం చాలించాడు. నా దగ్గిర గంభీరత, హుందాతనం ప్రదర్శించేవాడు. తనకు నేను దడిసి, అడుగులకు మడుగులొత్తాలని రామ్మూర్తి ఆశయం. అతని ఆశయాన్ని నేను నెరవేర్చలేకపొయ్యాను.

నాకు చాలాఆశ్చర్యం వేసింది నాప్రవర్తనకు. రామ్మూర్తి నన్ను ఆదరిస్తున్నాడు. నా జీవితాధ్యాయంలోకి వెలుగునింపాడు. అడుగునుండి తెరిపికి లాగాడు. రాణీ ఫాయిదాలో నన్ను జీవించమన్నాడు. అటువంటి రామ్మూర్తికి నేనెందుకు కృతజ్ఞత చూపించలేకపోతున్నాను? ఎందుకు విశ్వాసపాత్రురాలిని కాలేకపోతున్నాను? నాకింద, నా మెతుకులమీద ఆధారపడి, నా దయాధర్మభిక్షకోసం, ఎదురు చూసే రజాక్ మీద నాకెందు కంత దయ? రజాక్‌ను కొట్టిన దెబ్బలు నన్నుకొట్టినట్టుగానే భావించుకొని నేనెందుకు బాధ పడ్డాను?

ఒకనాటి మధ్యాహ్నం నేనూ రజాక్ గదిలో వున్నాం. అప్పటిదాకా ముద్దులతో నాకు వూపిరి తిరక్కుండా చేసి, కావిలింతల్లో నలిపి, చీల్చాడు రజాక్. రజాక్ చేతులు నా నడుంచుట్టూ అల్లుకొన్నాయి. నేను రజాక్ మెడ పక్కన చేతులు వేసి అతని వుద్రేకానికి నవ్వుతున్నాను. నవ్వేటప్పుడు నా చెక్కిళ్లు ఎరుపెక్కి ఎంతో అందంగా వుంటాయిట. క్రూరంగా నా బుగ్గ వైపుకు వొంగుతున్నాడు రజాక్. నేను ప్రాణాలు కడబట్టినట్టు గట్టిగా కళ్లు మూసుకొన్నాను. రామ్మూర్తి వొచ్చాడు. ఇద్దరం విడిపోయి దూరంగా నుంచున్నాం. రామ్మూర్తి కుర్చీతో తలపగిలేట్టు రజాక్‌ని కొట్టాడు. పనినుండి తీసేశాడు. నా వైపు కాఠ్రించి చూశాడు రామ్మూర్తి. రామ్మూర్తి నన్ను కొట్టలేదు. నామీది ప్రేమ, మోహం, నా సౌందర్యం, నన్ను రామ్మూర్తిచేత కొట్టనివ్వవు. రామ్మూర్తి నన్ను విడువ

లేదు ఎన్నితప్పులు చేసినా. అంతగా నాకు లొంగిపోయ్యాడు అతను.

రామ్మూర్తిమీద నాకు విశ్వాసం కుదర్లేదు ఎంత ప్రయత్నించినా. అతను నా ఆర్థిక బాధలన్నింటినీ తీర్చిన మాట వాస్తవమే అయినప్పటికీ రజాక్‌ని కొట్టడానికి రామ్మూర్తికి అధికారం లేనట్టుగా అనిపించింది. నన్ను క్రూరంగా హింసించినా అంత బాధపడేదాన్ని కాదు. నేను పడ్డ పొరబాటు బిగ్గిరిగా తెలిసింది నాకు. కేవలం డబ్బు కోసం మాత్రమే నేను భోగంవృత్తి స్వీకరించలేదు. అదే అయితే నేను నిష్పేచీగా ఆజన్మాంతం రామ్మూర్తికి కృతజ్ఞతాబద్ధురాలనై వుండేదాన్ని. డబ్బుకంటే ఎక్కువయిన దేనికోసమో నేను భోగందాన్నయ్యాను. ఆ విషయం యిప్పుడు రూఢీఅయింది.

రామ్మూర్తితో వుండడం నాకు, గాలిలేనికొట్లో వున్నట్లుగా వుంది. ఒకసారి ఎవరూ లేనప్పుడు రజాక్ నా దగ్గిరికొచ్చి "నిన్ను విడిచి బతకలేను" అన్నాడు. "ఈ బుగ్గలు, కాంతులు, జుట్టు, ఎట్లా విడవను ?... కాకపోతే నన్ను చంపు, నరుకు," అంటూ చిన్నబాకు నా చేతికిచ్చాడు. నాగభూషణం జ్ఞప్తికొచ్చాడు చప్పున. అట్లాగే రజాక్ గూడా మోసం చేస్తాడా ? అయినా రామ్మూర్తి దగ్గర వుండేకంటే, అట్లా రజాక్ చేత మోసగింపించుకోవడమే కాంతిగా, వుజ్వలంగా అనిపించింది.

చంద్రుడు పచ్చగా కుంకుతున్నాడు. మూడుగంటల రాత్రి. ఎంత ఆనందంగావున్నదీ ! — రామ్మూర్తి నన్ను

బలంగా కావిలించుకొని పడుకొన్నాడు చిన్నశబ్దాల నిద్రలో. కాళ్లు మెలికలువేశాడు. తల నా గుండెలమధ్య. మెల్లిగా తప్పించుకొన్నాను. రామ్మూర్తి లేతనవ్వులో వున్నాడు. ఏ సుఖమయ స్వప్నాల్లో తేలిపోతున్నాడో పాపం! ఉదయం నేను లేనిపక్క చూచుకొని ఏమయిపోతాడో? ఎందుకో నవ్వొచ్చింది ఆ వూహకు. కిటికీదగ్గిర రజాక్ నిశ్శబ్దంగా చూపులతో తొందరపెడుతున్నాడు నన్ను. సొమ్ములన్నీ తీసి, కుప్పగా, రామ్మూర్తికి వుదయమే కొంత శాంతం యిచ్చేట్టుగా, డ్రాయరుమీద పెట్టాను. సాదాచీరె కట్టుకొన్నాను సిల్కుది విప్పి. రామ్మూర్తివైపు చివరి చూపు చూశాను కంటి కొసలనించి. జాలి కలగలేదు. చీకటినుండి, మత్తునుండి, ఎడారినుండి, కాంతిలోకి, చైతన్యంలోకి, పరిమళ అలల అంతరాళాల్లోకి పోతున్నట్లుగా వుంది. మెల్లిగా తలుపునొక్కి రజాక్ వెంట వొచ్చేశాను.